క్లుప్తంగా

ఎస్పీ బాలు ఫ్యాన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గం



నారాయణపేట రూరల్: ఎస్పీ బాలసుబ్రమ ణ్యం అభిమానుల సంఘం రాష్ట్ర నూతన కార్య వర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. గౌరవ అధ్యక్షుడిగా మాజీ ఎంపీ జితేం దర్‌రెడ్డి, అధ్యక్షుడిగా నారాయణపేట బాలకేం ద్రం సూపరింటెండెంట్, ప్రముఖ గాయకులు మహిపాల్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా వెంకటేష్, ప్రధాన కార్యదర్శిగా ఎంపీ నాగరాజులు ఎంపి కయ్యారు. అదేవిధంగా మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లా అధ్యక్షుడిగా చంద్రమౌ ళి, వసంత్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా రామకృష్ణ కల్యాణి నియమితులయ్యారు. కళ లను అభివృద్ధి చేయడానికి నిరంతరం సైనికు డిలా పనిచేస్తున్నట్లు తెలిపారు.

అర్థిక సాయం అందజేత



మక్తల్: మండలంలోని పంచదేవ్‌పాడులో రాతి మాలే ఆంజనేయులు కూతురు దాతమ్మ చదు వుకోసం హైదరాబాద్‌కు చెందిన ఎస్‌వీ కన్‌స్ట్ర క్షన్ మ్యానేజింగ్ డైరెక్టర్ స్వప్న నర్సింహాచారి ఆర్థిక సాయంగా విద్యార్థి తండ్రికి గురువారం రూ. 20వేలు నగదును అందజేశారు.

నర్వ: మండల కేంద్రానికి చెందిన బోయ ఎద్దుల చంద్రప్ప అనారోగ్యంతో మృతిచెం దారు. ఆయన కుటుంబాన్ని మాజీ విండో చైర్మన్ బంగ్లా లక్ష్మీకాంత్‌రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా అంత్యక్రియల కోసం రూ. 5వేలు అందజేశారు. బాధిత కుటుంబానికి ఎల్లవేళల సహకారం అందించి అన్నివిధాల ఆదుకుంటామన్నారు. ఆయనతోపాటు నాయ కులు రాములుగౌడ్, అజిత్‌సింహారెడ్డి, రాంరెడ్డి తదితరులు ఉన్నారు.

వీరశైవ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్నిక

మరికల్: జిల్లా వీరశైవ సంఘం ప్రధాన కార్యద ర్శిగా మరికల్‌కు చెందిన శివకుమార్‌ను గురు వారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కేం ద్రంలో జరిగిన సమావేశంలో తనను ఎన్ను కున్న జిల్లా కమిటీకి ఆయన కృతజ్ఞతలు తెలు పుకున్నారు. సంఘం అభివృద్ధికోసం తనవం తు సహకారం ఉంటుందన్నారు. అనంతరం మండల వీరశైవ సంఘం సభ్యులు ఆయనను ఘనంగా సన్మానించారు.

లో ఓల్టేజ్ సమస్య పట్టదా?



మాగనూర్: మండల కేంద్రంలోని శివకాలనీ తోపాటు మరికొన్ని నివాసంలో విద్యుత్ లో ఓల్టేజ్ సమస్యతో ఇబ్బందులు పడుతున్న అధి కారులకు పట్టాదా అని ప్రశ్నిస్తున్నారు. గతం లో లోఓల్టేజ్‌తో సమస్యలు తలెత్తడంతో అధికా రులు స్పందించి సమస్యను పరిష్కరించేం దుకు చర్యగా స్థానిక ఆంజనేయస్వామి ఆలయ సమీపంలో నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుకు దిమ్మె ఏర్పాటుచేసి దానిపై ట్రాన్స్ ఫార్మర్‌ను ఉంచారు. అయితే నెలరోజులు గడు స్తున్న నేటికి విద్యుత్ కనెక్షన్ ఏర్పాటు చేయక పోవడంతో ట్రాన్స్‌ఫార్మర్ దిష్టిబొమ్మల మా రింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

చివరి దశకు కస్తుర్బా నిర్మాణ పనులు

మరికల్: ఐదేళ్ల నుంచి ఎదురుచూస్తున్న కస్తు ర్బా భవన నిర్మాణ పనులు ఎట్టకేలకు చివరి దశకు చేరుకున్నాయి. మండలంలోని పస్పుల గ్రామ శివారులో నిర్మిస్తున్న భవన నిర్మాణ పనులు అనేక ఆటంకాల మధ్యన ఇన్నాళ్లు కొన సాగాయి. మరో రెండు నెలల్లో పస్పుల వద్ద నూతన భవనం పనులు పూర్తయ్యే అవకాశం ఉంది. వచ్చే విద్యా సంవత్సరం నుంచి కొత్త భవనం ప్రారంభమయ్యే అవకాశం ఉందని అధికారులు తెలుపుతున్నారు.



గ్రంథాలయం.. నిర్వహణ ఎక్కడ?

- శిథిలావస్థలో భవనాలు
- కన్పించని కొత్త పుస్తకాలు
- నిరుద్యోగుల పోటీ పరీక్షలకు పాతపుస్తకాలే



మరికల్‌లో పాత పంచాయతీలో కొనసాగుతున్న గ్రంథాలయం

మరికల్: విద్యార్థులు.. యువత మేథశక్తిని పెంచు కొనేందుకు ఏర్పాటుచేసిన గ్రంథాలయాల నిర్వ హణ గాడి తప్పుతోంది. ఏళ్లుగా పాత భవనాల్లోనే కొనసాగుతున్నాయి. కొత్త పుస్తకాల ఊసేలేదు. పోటీ పరీక్షల సమయంలో పేద విద్యార్థులకు సరైన పుస్తకాలు దొరకడం లేదు. చాలాచోట్ల గ్రంథాపాల కులు లేక అటెండర్లే పెద్ద దిక్కుగా ఉంటు వాటిని నడిపిస్తున్నారు.

నియోజకవర్గంలో ఏ మండలంలో చూసినా గ్రం థాలయాల నిర్వహణ అధ్వానంగా మారింది. కొన్ని అద్దె భవనాల్లో మరికొన్ని మండల్లాలోని పురాతన భవనాల్లో నిర్వహిస్తున్నారు. ఏళ్లుగా మారని ఈ విజ్ఞాన కేంద్రాలకు పాఠకులు వెళ్లేం దుకు ఆసక్తి చూపడం లేదు.

ఇది పరిస్థితి..

నారాయణపేట మినహా జిల్లాలో మిగిలిన మండ లాల్లో గ్రంథాలయాల నిర్వహణ ఇబ్బందిగా మారింది. దామరగిద్దలో ఆరేళ్ల కిందట సొంత భవనం సమకూరినా గ్రంథాలయానికి అటెండర్లే దిక్కయ్యారు. ధన్వాడలో కొన్నేళ్ల కిందట నిర్మించిన సొంత భవనానికి బీటలు ఏర్పడ్డాయి. ధన్వాడ, నర్వకు ఒక్కరే గ్రంథ పాలకుడిని కేటాయించినా విధులకు సరిగ్గా హాజరు కాలేని పరిస్థితి. మద్దూ రులో అద్దె భవనంలో కొనసాగిస్తున్నారు. కోస్గిలో రోడ్లు, భవనాల అతిథిగృహ భవనంలో కొనసాగు తుంది. మక్తల్, మాగనూర్, ఊట్కూర్, నర్వ, మం డలాల్లో అటెండర్లే ఉంటున్నారు.

కొత్త మండలాల్లో ఇది పరిస్థితి..

కొత్తగా ఏర్పడిన మరికల్, కృష్ణా మండలాల్లో గ్రం థాలయాల ఊసే లేదు. కృష్ణాలో ఇప్పటివరకు గ్రం థాలయం లేక ఉన్నత విద్యాభ్యాసం పోటీపరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. మరికల్‌లో పాత పంచాయతీ కార్యాలయం లో తాత్కాలిక సిబ్బందితో కార్యకలాపాలను నిర్వహిస్తున్నారు. పేద విద్యార్థులకు పోటీ పరీ క్షలకు పుస్తకాలు అందుబాటులో లేక ఇబ్బందులు తప్పడం లేదు. గతంలో పనిచేసిన గ్రామీణ గ్రంథా లయాలు పూర్తిగా మూతపడ్డాయి. గ్రంథాలయాలు ఏర్పడిన నాటి నుంచి ఇప్పటి వరకు నిర్వహణను పట్టించుకునే నాథుడే లేడు. గతంలో పంపిణీ చేసిన పాత పుస్తకాలు ఇటీవల వచ్చిన కొన్ని పుస్తకాలు మాత్రమే పాఠకులకు అందుబాటులో ఉన్నాయి.

నిరుద్యోగులను అర్థం చేసుకోవాలి..



ఉన్నత విద్యను అభ్యసించ డంకోసం పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరు ద్యోగుల బాధను అర్థం చేసుకుని గ్రంథాల యాల్లో కొత్త పుస్తకాలను తెప్పించాలి. గతంలో ఉన్న పాతపుస్తకాలు మాత్రమే ఉండడంతో వాటితో తమకు ఉపయోగం లేదు.

శ్రీకాంత్‌రెడ్డి, నిరుద్యోగి, మరికల్

గ్రామీణ గ్రంథాలయాలు ఉండాలి..



విద్యార్థులకు ఉన్నతమైన మేథశక్తి, విజ్ఞానం అందించే గ్రంథాలయా లకు ప్రభుత్వం కొత్త భవనాలను నిర్మించాలి. అలాగే ప్రతి గ్రామం లో గ్రామీణ గ్రంథాలయాలు ఏర్పాటు చేయాలి. శిథిలావస్థకు చేరినా వాటిలో కొన సాగించడంతో వర్షాకాలంలో ప్రమాదం పొంచి ఉంది. నిరుద్యోగులు పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేందుకు నూతన పాఠ్యంశాలకు తెప్పించాలి.

రాంచంద్రయ్యగౌడ్, తీలేర్

కొత్త పుస్తకాలు తెప్పిస్తాం..

ప్రస్తుతం పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగులు కోరితే వారికోసం కొత్త పుస్త కాలు తెప్పిస్తాం. శిథిలావస్థకు చేరినా గ్రంథా లయ భవనాలను నిర్మించేందుకు ప్రత్యేక నిధులు ఏమిలేవు. ఉన్నవాటిలో సర్దుకుంటు న్నాం. గ్రంథపాలకులకు వేతనాలు ఇవ్వలేని పరిస్థితి ఉంది. కొత్త భవనాల కోసం ప్రతిపా దనాలు పంపిస్తాం.

సురేష్‌బాబు, జిల్లా గ్రంథాలయ కార్యదర్శి

ఎయిడ్స్‌ను తరిమేద్దాం



నర్వలో అవగాహన కల్పిస్తున్న కళాజాత బృందం



ఊట్కూర్‌లో..

నర్వ: ఎయిడ్స్ వ్యాధి నిర్మూలనకు మనమందరం కృషిచేద్దామని కళాజాత బృందం సభ్యులు అన్నారు. గురువారం మండలంలోని అంబేడ్కర్ చౌరస్తా వద్ద ఎయిడ్స్ నిర్మూలనపై ప్రజలకు అవగా హన కల్పించారు. కళాజాత బృందం సభ్యులు ఆటపాటల ద్వారా ప్రాణంతకమైన ఎయిడ్స్‌పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎయిడ్స్ మహ మ్మారిని దరిచేరకుండా చూడాల్సిన కనీస జాగ్రత్త లను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో సర్పం చ్ పెద్దింటి సంధ్యఆంజనేయులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఊట్కూరు: మండలంలోని అంబేడ్కర్ చౌరస్తాలో గురువారం ఎయిడ్స్ నిర్మూలనపై ప్రజలకు అవగా హన కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సూర్య ప్రకాశ్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎయిడ్స్‌పై ప్రజలు అప్ర మత్తంగా ఉండాలన్నారు. ఎయిడ్స్ లక్షణాలు ఉన్న వారు వెంటనే వైద్యులను సంప్రదించి జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అనంతరం ఆట, పాట ద్వారా కళాజాత బృందం ప్రజలకు అవగాహన కల్పించి ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో కళాజాత సభ్యులు రవి, వెంకటయ్య, ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

రాముడి అక్షతల ఊరేగింపు



మరికల్: అయోధ్యలో నూతన రామమందిర ప్రారంభోత్సవం సందర్భంగా శ్రీరాముడి విగ్రహ ప్రతిష్ఠాపనను పురస్కరించుకొని ప్రతి ఇంట్లో దీపాలు వెలిగించి పండుగను జరుపుకోవాలని నాయకులు కోరారు. మండ లంలోని పెద్దచింతకుంటలో గురువారం శ్రీరాముడి అక్షతలను ఊరేగించారు. అనం తరం భక్తిశ్రద్ధలతో ఇంటింటికీ అందజేశారు. ఈ నెల 22న అయోధ్యలో రాముడి విగ్రహ ప్రతిష్ఠాపన జరిగే వరకు అక్షతలకు నిత్యం పూజలు చేయాలని గ్రామస్తులకు విశ్వహిం దూ పరిషత్ సభ్యులు సూచించారు.

కొనసాగుతున్న ప్రజాపాలన



మద్దూర్‌లో దరఖాస్తులను స్వీకరిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ వనజమ్మ

మద్దూరు: ప్రజాపాలనను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీ చైర్‌పర్సన్ వనజమ్మ తెలిపారు. గురువారం కొత్తపల్లి మండలంలోని తిమ్మారెడ్డిపల్లి, మన్నాపూర్ గ్రామాల్లో అధికారులు నిర్వహిస్తున్న ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణలో ఆమె పాల్గొని మాట్లాడారు.. దరఖాస్తు ఫారాలను ఎక్కడ కొనుక్కోవద్దని పంచాయతీ కార్యదర్శుల వద్ద నుం చి తీసుకోవాలన్నారు. ఈ ఐదు గ్యారంటీలతోపాటు రెవెన్యూ సంబంధించిన దరఖాస్తులను తీసుకునే విధంగా ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసుకోవాలని అధికారులకు ఆమె ఆదేశించారు. ఆమెతోపాటు జెడ్పీడిప్యూటీ సీఈఓ జ్యోతి, జెడ్పీటీసీ రఘుపతి రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నర్సింహ ఉన్నారు.

మండలంలో 2300 దరఖాస్తులు

మద్దూరు, కొత్తపల్లి మండలాల్లో ప్రజాపాలన దర ఖాస్తులు 2300 వచ్చాయని ఎంపీడీఓ సుధాకర్‌రెడ్డి తెలిపారు. మన్నాపూర్‌లో 359, నాగిరెడ్డిపల్లి 386, నందిగామ 290, తిమ్మారెడ్డిపల్లి312, వీరారం 260 దరఖాస్తులు వచ్చాయి. వీటితో పాటు ఇతర దరఖా స్తులు 829 వచ్చాయని అధికారులు తెలిపారు.

మక్తల్: ప్రభుత్వం ఆరు గ్యారంటీల కోసం స్వీకరి స్తున్న దరఖాస్తుల్లో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని కౌన్సిలర్ ప్రసన్నరెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని 16వార్డుల్లో 1300 దరఖా స్తులు వచ్చాయని తెలిపారు. కార్యక్రమంలో చైర్‌ప ర్సన్ పావనీ, వైస్ చైర్మన్ అఖిలరెడ్డి, కౌన్సిలర్లు స్వేతారెడ్డి, కౌసల్య, అర్చన, మొగులప్ప, కొం డయ్య, చీరాల సత్యనారాయణ, ప్రసన్నరెడ్డి, రాములు తదితరులు పాల్గొన్నారు.

నర్వ: కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీ లతో చేపట్టనున్న ప్రజాపాలనతో ప్రజల ఇబ్బం దులు తీరనున్నాయని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. గురువారం రాయికోడ్, కల్వాల్, నాగిరె డ్డిపల్లి గ్రామాల్లో ప్రజాపాలనలో ఆయన పాల్గొ న్నారు. ఈ సందర్భంగా రాయికోడ్‌లో ముఖ్యమం త్రి సందేశం వినిపించిన తర్వాత ప్రజల నుంచి దరఖాస్తులను అధికారులతో కలిసి స్వీకరించారు. అనంతరం నాగిరెడ్డిపల్లి, కల్వాల్ గ్రామాల్లో ప్రజల కు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా దరఖాస్తుల ను స్వీకరించాలని ఆయన అధికారులకు సూచిం చారు. కార్యక్రమంలో తహసీల్దార్ మల్లారెడ్డి, ఎం పీడీఓ సుదర్శన్, ఎంపీపీ జయరాములుశెట్టి, విండో చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు సుశీల, మహేశ్వరమ్మ, సుజాత, ఎంపీటీసీలు సుధా కర్‌రెడ్డి, చెన్నయ్యసాగర్, నాయకులు జగన్‌మోహన్ రెడ్డి, లక్ష్మణ్‌గౌడ్, మల్లేష్, ఆంజనేయులుగౌడ్, జబ్బార్, శ్రీనివాస్‌రెడ్డి, రవిసాగర్ పాల్గొన్నారు.

ఊట్కూరు: మండలంలో గురువారం ప్రజాపాలన కార్యక్రమం కొనసాగింది. ఊట్కూరు, అమీన్‌పూర్, పులుమామిడి, పెద్దజట్రం తదితర గ్రామాల్లో ప్రజలు దరఖాస్తు చేసుకున్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో 655దరఖాస్తులు వచ్చినట్లు ఎం పీడీఓ రమేష్‌కుమార్ తెలిపారు. తహసీల్దార్ శివశ్రీ నివాస్, వ్యవసాయాధికారి గణేష్‌రెడ్డి తదితరులు గ్రామాలను సందర్శించారు.

దామరగిద్ద: ప్రజా పాలనలో అర్హులు దరఖాస్తు చేసుకోవాలని ప్రత్యేక అధికారి గోపాల్ నాయక్, తహీల్దార్ నాగజ్యోతి ఎంపీడీఓ అన్నారు. గురువారం మండలంలోని కందెన్‌పల్లి, పిడెంపల్లి గ్రామాల్లో ప్రజాపాలన దరఖాస్తును వారు పరిశీలిం చారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు స్థానిక సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

విధిగా నమోదు చేయాలి

దామరగిద్ద: ప్రజా పాలనలో అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలని అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ అన్నారు. గురువారం మం డలంలోని ముస్తాపేట్‌లో ప్రజా పాలన దరఖాస్తు కౌంటర్‌లను పరిశీలించారు. ప్రతి ఒక్కరి నుంచి దరఖాస్తుల తీసుకోవాలని పథ కాలను పొందేందుకు అవసరమైన వివరాలను విధిగా నమోదుచేయాలని కోరారు. కార్య క్రమంలో మండల ప్రత్యేక అధికారి గోపాల్ నాయక్, తహసీల్దార్ నాగజ్యోతి, ఎండీడీఓ శ్రీధర్ పంచాయతీ కార్యదర్శులు, స్థానిక సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు



దరఖాస్తును స్వీకరిస్తున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మక్తల్: గ్రామాల్లో అర్హులయిన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తామని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పేర్కొన్నారు. గురువారం పారేవుల, సామాన్‌పల్లి, దాదాన్‌పల్లి, అనుగొండ, జౌళపూర్, సోమేశ్వర్‌బండ గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వం ఎన్ని కల్లో ఇచ్చిన హామీలను కచ్చితంగా అమలు చేస్తుందన్నారు. మండలంలోని మొత్తం 1627 దరఖాస్తులు అధికారులు స్వీకరించారు. అలాగే మండలంలోని అనుగొండలో జెడ్పీఉన్నత పాఠ శాలను ఎమ్మెల్యే తనిఖీ చేశారు. అనంతరం అక్కడే విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని మెనూ ప్రకారం వడ్డించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ లక్ష్మారెడ్డి, మండల ప్రత్యేక అధికారి జాన్‌సుధాకర్ తహసీల్దార్ సువర్ణరాజు, ఎంపీడీఓ సద్గుణ, ఎంపీఓ రహిమతుల్లా, విష్ణువ ర్ధన్‌రెడ్డి, సర్పంచ్లు యశోదమ్మ, రమేష్, ప్రతాప్ రెడ్డి, వెంకటప్ప, వెంకటేశ్వర్‌రెడ్డి, ఎంపీటీసీ పద్మ, అశిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

- ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి



ఎల్‌ఎల్‌టీఏ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పర్ణికారెడ్డి

నారాయణపేట రూరల్: ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృ షి చేస్తుందని ఎమ్మెల్యే చిట్టెం పర్ణి కారెడ్డి అన్నారు. స్థానిక సీవీఆర్ భవన్‌లో గురువారం తపస్, ఎస్‌ఎల్‌టీ ఏ, యూటీఎఫ్ ఉపాధ్యాయ సంఘాల తోపాటు రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌లను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ.. విద్యారంగా అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం తొలి ప్రాధాన్యత ఇస్తుందని, ఉపాధ్యాయుల సమ స్యలపై దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఆయా సంఘాల తరపున వినతిపత్రాలు అంద జేశారు. సీపీఎస్ రద్దు, స్కావింజర్ల నియామకం, పండిట్ పీఈటీల అప్‌గ్రేడేషన్, బదిలీలు, పదోన్న తులను చేపట్టాలన్నారు. అదేవిధంగా రిటైర్డ్ ఉద్యో గులకు ప్రతీనెల మొదటి తేదీకి పింఛన్ ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో శేర్‌కృష్ణారెడ్డి, నర్సింహ, శివరాములు, బాలాజి, యశ్వంత్, లక్ష్మీకాంత్, సత్యనారాయణ, సంతోష్‌కుమార్ పాల్గొన్నారు.

ఎల్ఓసీ అందజేత

దామరగిద్ద: ప్రభుత్వం పేదలకు మెరుగైన ఆరోగ్య సేవలను అందించేందుకు సీఎంఆర్ ద్వారా భరోసా కల్పిస్తుందని ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి అన్నారు. దామరగిద్దకు చెందిన వడ్ల కన్కప్ప కిడ్నీ సమస్యతో బాధపడుతుండగా మెరుగైన వైద్యం కోసం గురువారం సీఎం సహాయనిధి ద్వారా మం జూరు చేసిన రూ. 2.5 లక్షల ఎల్ఓసీని ఆమె బాధిత కుటుంబానికి అందజేశారు. కన్కప్ప కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞలు తెలియజేశారు.

లింగాయత్‌ల అభ్యున్నతికి కృషి



నూతన సభ్యులతో ప్రమాణస్వీకారం చేయిస్తున్న కొండ వీరన్న

నారాయణపేట రూరల్ : వీరశైవ లింగాయత్ – లిం గ బలిజ సంఘం అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తు న్నట్లు ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కొండ వీరన్న అన్నారు. పట్టణంలోని శివలింగేశ్వరస్వామి ఆల యంలో నిర్వహించిన జిల్లా నూతన కార్యవర్గ ఎన్ని కకు మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు గాజుల శివకుమార్‌తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భం గా నూతన అధ్యక్షుడిగా రవికుమార్, ప్రధాన కార్యదర్శిగా లక్కాకుల శివకుమార్, కో శాధికారిగా బసంత్రాజ్‌లు ఎన్నికయ్యారు. మిగితా కార్యవ ర్గాన్ని వారం రోజుల్లో ప్రకటిస్తున్నట్లు తెలిపారు. అంతకుముందు బసవేశ్వర చిత్రపటానికి పూజలు చేశారు. లింగ పూజ విశిష్టతను వివరించారు. ఓబీసీ సాధనే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. అనంతరం ప్రమాణ స్వీకారం చేయిం చారు. కార్యక్రమంలో గందె రవికాంత్, శంకర్ బాబు, బర్ల శ్రీశైలం, మల్లికార్జున్, మల్లన్న, ఆవుటి మల్లేష్, శంక్రప్ప, బస్వరాజ్, ల్యాబ్ శివకుమార్, లిఖి రఘుబాబు, అర్కంచిరవి, డాక్టర్ సచిన్, శ్రవణ్, ఉమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్ ఏర్పాటుకు సాయం



నగదును అందజేస్తున్న దండు అయ్యప్ప

నర్వ: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో వలంటీర్ ఏర్పాటుకు మూడు నెలల వేతనాన్ని బీఆ ర్ఎస్ నాయకులు దండు అయ్యప్ప సాయం చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉపాధ్యా యుల కొరతను తీర్చేందుకు హెచ్ఎం రాజేష్ అభ్య ర్థన మేరకు 3 నెలల వేతనం రూ. 18వేలు గురు వారం ఆయనకు నగదును అందజేశారు. దండు అయ్యప్పను ఎస్ఎంసీ చైర్మన్ రఫీ, ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో రాంపూర్ శంకర్ తదితరులు ఉన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు



ఆత్మకూర్ పోలీస్ స్టేషన్‌లో నంబర్‌ప్లేట్ లేని ద్విచక్ర వాహనాలు

ఆత్మకూర్: సరైన పత్రాలు, నెంబర్ ప్లేట్ లేని ద్విచ క్రవాహనాలను సీజ్ చేసినట్లు ఎస్ఐ నరేందర్ తెలి పారు. గురువారం ఎస్పీ రక్షిత కే మూర్తి ఆదేశాల మేరకు పోలీసులు పట్టణంలోని ప్రధాన కూడళ్లలో వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా 21 ద్విచక్ర వాహనాలకు నెంబర్ ప్లేట్లు లేకపోవడం తో వాటిని స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్‌కు తర లించామన్నారు. అన్నిరకాల అనుమతులు, నెంబర్ ప్లేట్లు, హెల్మెట్లను తప్పని సరిగా చూసుకోవాలని, లేని పక్షంలో చర్యలు తప్పవని హెచ్చరించారు.

క్రమశిక్షణతో కూడిన విద్య

ఆత్మకూర్: ప్రభుత్వ పాఠశాలల్లో క్రమశిక్షణతో కూడిన మెరుగైన విద్య అందిస్తున్నామని, మధ్యలో చదువు మానేసిన పిల్లలను బడులకు పంపాలని ఎంఈఓ భాస్కర్‌సింగ్ అన్నారు. గురువారం మండ లంలోని గ్రామాల్లో బడిబయట పిల్లల సర్వే నిర్వ హించారు. ఈసందర్భంగా సీఆర్పీ సౌమ్యరాణి తిప్పుడంపల్లిలో ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరిం చారు.

తాగునీటి సౌకర్యం కల్పించాలి



విద్యార్థులతో మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ఆత్మకూర్: ప్రభుత్వ పాఠశాల్లో విద్యార్థులకు తాగునీటి సౌకర్యం లేని కారణంగా ఇబ్బం దుల పాలవుతున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాఘవ అన్నారు. గురువారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో ఎస్ఎఫ్ఐ నాయకులు సందర్శించి విద్యార్థుల సమస్య లను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో నల్లా నీళ్లను ఇస్తుండడంతో విద్యార్థులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, ఫిల్టర్ నీటిని అందుబాటులో ఉంచాలని కోరారు. సరిపడే బాత్రూంలు లేకపోవడం, తరగతి గదులు తక్కువగా ఉన్నాయని సమస్యలన్నింటిని వెంటనే పరిష్కరించాలన్నారు. రమేష్, కుమార్, అంజి, కృ ష్ణ, రాకేష్, సందీప్, విద్యార్థులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో అయ్యప్ప మహాపడిపూజ



పూజలో పాల్గొన్న దీక్షాపరులు

ఆత్మకూర్: జ్యోతిస్వరూపుడు అయ్యప్పస్వామి పడిపూజ మహోత్సవాన్ని గురువారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక అయ్యప్ప క్షేత్రం లో ఆత్మకూర్ ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో గురుస్వా ములు, అనిల్, శ్రీనివాసులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్పస్వామి దీక్ష అందరికీ మోక్షదాయకమని స్వామియే శరణం అయ్యప్ప అంటూ ఘోషించే అయ్యప్పస్మరణ శుభదాయకమ న్నారు. అనంతరం భక్తులకు అన్నదానం, దీక్షాపరు లకు బిక్ష ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో చైర్‌ప ర్సన్ గాయత్రి, వైస్‌చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, టీపీ సీసీ అధికార ప్రతినిధి నాగరాజుగౌడ్, నాయకులు రవికుమార్, గంగాధర్‌గౌడ్, రహ్మతుల్లా, మచ్చేంద ర్‌గౌడ్, ప్రెస్‌క్లబ్ నిర్వాహకులు జిందే శ్రీను, తొకలి శ్రీను, తిర్మలేష్, విజయ్‌కుమార్, లూకాస్, మహమ్మద్ రఫీ, గురుస్వాములు జిన్నారం శ్రీను, బాలు, తోటరవి, గాడిలక్ష్మణ్, పురుషోత్తం, దివా కర్, నరేష్, హర్షగౌడ్, బాలరాజు పాల్గొన్నారు.